

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 18 డిసెంబర్ 2023 పేజీలు : 04


# ఎనిమిది గ్రామాల లబ్దిదారులు 568 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ

**- నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్నా, - అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు అందిస్తాం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి.

**అనంతపురం రూరల్,డిసెంబర్ 17 ప్రభాతవార్త:** రాప్తాడు నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు అందిస్తామని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అనంత రూరల్ మండలంలోని పాపంపేటలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. అనంత రూరల్ మండలంలో గ్రామాలైన పాపంపేట సచివాలయం 4లో 84సచివాలయం5లో 180 కామారుపల్లి 39, చిన్నంపల్లి 06,ఆలమూరు 64,కట్టకిందపల్లి76,కొడిమి 82,ఎన్ఎన్‌కుంట 38 మొత్తం 568 మంది లబ్దిదారులకు మండల నాయకులు,అధికారులతో కలసి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పట్టాల పంపిణీ గత రెండు సంవత్సరాల కిందటే చేయాల్సిందేనన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు కోర్టుకు పోయి స్టేలు తీసుకవావడం వలన ఆ స్టేలను క్లీయర్ చేసుకోవడం వలన కొంత ఆలస్యం అయిందన్నారు. పట్టించుకోలేదని కాని జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయి నేను ఎమ్మెల్యే అయిన వచ్చిన తరువాత వంద కీలోమీటర్ల



ఇళ్ల పట్టాలు పంపణీ చేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి,

విద్యారణ్యనగర్‌లో శోత్రియం భూముల్లో పేదలు ఇళ్ల కట్టుకుంటే దానికి పరిటాల రవీంద్ర నగర్ అని బోర్డు పెట్టీ దాదాపుగా 300 ఇళ్ల నుంచి లక్ష నుంచి మూడు లక్షల వరకు వసూలు చేయడం జరిగిందని మేము వచ్చిన తరువాత ప్రజలను కాపాడుకుంటు వచ్చామన్నారు. రూరల్ మండలంలోని గ్రామాల్లో మౌళిక సదుపాయాలు ఏర్పాటు గురించి గత ప్రభుత్వాలు రోడ్లు,డ్రైనేజీ కాలువ,అలాగే మట్టీరోడ్లు ఏర్పాటు చేసి రూరల్ మండలాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకపోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా రూరల్ మండలానికి పీఏబిఆర్ నుంచి నీటీ తీసుకవచ్చి ప్రతి ఇంటీకి మంచి నీళ్ల ఇస్తామన్నారు. అనంతరం ఇళ్ల పట్టాలు మంజూరైన లబ్దిదారులకు 568 మందికి పట్టాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాధమ్మ ధనుంయ యాదవ్,ఎంపిపి వరలక్ష్మి,వైఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి,జెడ్పటిసి చంద్రకుమార్,జెసిఎస్ కన్వీనర్ శ్యామ్‌సుందర్‌శాస్త్రీ, మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ గోపాల్‌రెడ్డి, లోక్‌నాథ్‌రెడ్డి,నీరుగంటీ నారాయణరెడ్డి,మాధన్న యాదవ్,ఎంపిటిసి సందీప్‌యాదవ్,తహశీల్దార్ విజయలక్ష్మి,ఎంపిడిఓ వై.పుల్లయ్య,పంచాయితీ కార్యదర్శులు అశోక్‌బాబు,రామకృష్ణ,హిదయతుల్లా,సర్దార్‌వలి,విఆర్ఓలు కిరణ్,సురేంద్ర,సాయి కిరణ్,రమేష్,వియల.రఘు,సచివాలయ కార్యదర్శులు బాలచంద్రారెడ్డి,మహేంద్రరెడ్డి, ఎంపిటిసిలు,సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు,అధిక సంఖ్యలో మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో సిపిఎం రూట్ ఎటు..?

**- ఒంటరి పోరా..? ఇతర పార్టీలతో పొత్తులా..? - 16 అసెంబ్లీ, మూడు లోక్ సభ స్థానాలపై సీపీఎం దృష్టి - టిడిపి అధినేత చంద్రబాబు స్నేహం ఎవరితో..?**

**అనంతపురం, డిసెంబర్ 17 ప్రభాతవార్త బ్యూరో**

ఎన్నికలకు ప్రధాన రాజకీయ పార్టీలు సిద్ధమవుతున్న నేపథ్యంలో సిపిఎం పార్టీ వ్యూహం ఏమిటీ..? రాష్ట్రంలో ఒంటరి పోరునా..? ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకొని సిపిఎం ఎన్నికల బరిలో దిగుతుందా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంలో ఇప్పుడే చెప్పలేమంటున్నారు. సిపిఎం నేతలు, తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్‌తోపాటు పొత్తు పెట్టుకుని ఎన్నికల బరిలో దిగాలని సిపిఎం కూడా యోచించింది. అయితే సీపీఎం వారు కోరిన కొన్ని సీట్లు కూడా ఇచ్చేందుకు కూడా కాంగ్రెస్ నేతలు మొండికేశారు. దీంతో ఒక సీట్ ఇచ్చినా క ఆంగ్రెస్తఓ పొత్తుపెట్టుకుని తెలంగాణలో సిపిఐ బరిలో దిగింది. అయతే సిపిఎం మాత్రం తెలంగాణలో ఒంటరిగా పోటీ చేసిన విషయం తెలిసిందే. తెలంగాణ ఎన్నికల్లో సిపిఐ స్థానాన్ని గెలుచుకోగా సిపిఎం ఒంటరి పోరు ఓట్లు బాగా సాధజంచింది. కానీ ఒక స్థానంలో కూడా గెలవలేదు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే ఎన్నికల్లో సిపిఐ, సిపిఎంలు టిడిపితో పొత్తు పెట్టుకుంటాయా లేదా అన్నది ప్రధానంగా చర్చనీయాంశంగా మారింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో జనసేనతో పొత్తుంది. ఇదే నమయంలో జనసేన ఏపిలో తెలుగుదేశంతో

సిపిఎం

సిపిఐ

పొత్తుపెట్టుకుంది. జనసేన-టిడిపి కూటమి కలిసి ఎన్నికల బరిలో దిగేందుకు సిద్ధమవుతున్నాయి సిద్దం అవుతున్నాయి. ఈ కూటమిలో బిజెపి చేరుతుందా లేదా..? అన్నది సస్పెన్స్‌గా మారింది. టిడిపి జనసేన కూటమిలో బిజెపి చేరితే సిపిఐ, సిపిఎం పార్టీలు ఆ కూటమిలోకి దారులు మోసిపోతాయి. ప్రస్తుత పరిస్థితుల్లో టిడిపి, జనసేనతో కలిసి సిపిఐ పని చేసేందుకు, పొత్తు పెట్టుకునేందుకు ఆసక్తి చూపుతోంది. తమకు ఫలానా కావాలని సిపిఐ అడిగినా పొత్తులో భాగంగా రెండు మూడు స్తానాలు ఇచ్చినా సర్దుకుపోయే అవకాశం ఉంది. ఒంటరిగా పోటీ చేయాలంటే రాష్ట్రంలో దాదాపు 25పైగా అసెంబ్లీ స్థానాల్లో ఎన్నికల బరిలో దిగేందుకు సిద్ధం కావాలని గత అక్టోబర్, నవంబర్ నెలలో విజయవాడలో జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాల్లో సిపిఐ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ పరిస్థితిలో వేచి చూసి దూరంలో బిజెపి అధిష్టానం వ్యవహరిస్తున్న టిడిపి కూటమితో పొత్తు ఉంటుందా ఉండదా అన్నది చెప్పలేని పరిస్థితి కా ఫ్రేమ్‌లో ఉంది.

**16 శాసనసభ స్థానాలపై సిపిఎం కన్ను :** ఇతర పార్టీలతో పొత్తు లేకుండా రాబోయే ఎన్నికల బరిలో దిగితే 16 శాసనసభ స్థానాలు, మూడు లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయాలని సిపిఎం సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. నెల్లూరు, కర్నూలు, అరకు పార్లమెంట్ స్థానాలతోపాటు అనంతపురం అర్బన్, కర్నూలు సిటీ, విశాఖపట్నం పశ్చిమ, వియవాడ సెంట్రల్, మంగళగిరి, ఉండి, రంపచోడవరం తదితర శాసనసభ స్థానాల్లో సిపిఎం వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని యోచిస్తోంది. భాగంగా కార్యకర్తలను, నాయకులను సమాయత్తం చేస్తూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజలకు దగ్గర అయ్యేందుకు సిపిఎం ముందుకెళ్తోంది. అనంతపురం జిల్లాలో అనంతపురం అర్బన్ స్థానం నుంచి సిపిఎం తరపున రాంభూపాల్ 2014 ఒంటరిగా పోటీ చేసి 5360 ఓట్లు తెచ్చుకున్నారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో అదే స్థానంలో సిపిఐ, సిపిఎం అభ్యర్థులు వేరువేరుగా పోటీ చేయగా సిపిఐకి 2400 ఓట్లు రాగా, సిపిఎంకు 3900 ఓట్లు వచ్చినట్లు తెలియవచ్చింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో కామ్రేడ్లు ఒంటరిగా పోటీ చేస్తే అనంతపురం, గుంతకల్లు, ఉరవకొండ, కదిరి, కళ్యాణ్ దుర్గం స్థలాల్లో పోటీ చేసే అవకాశం ఉంది. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు వచ్చే ఎన్నికల్లో కామ్రేడ్‌లతో కలిసి వెళ్తారా లేక బిజెపితో కలిసి వెళ్తారా అన్నది సస్పెన్స్‌గా ఉంది. నా రూటే సపరేటు అన్న రీతిలో ఇతర పార్టీలతో గుర్తు పెట్టుకోకుండా ఒంటరి పోరుకు వైసీపీ సిద్ధమవుతోంది. ఈ పరిస్థితుల్లో రానున్న రోజుల్లో బిజెపి, టిడిపి, జనసేన ఎలా వ్యవహరిస్తాయి..? కామ్రేడ్‌లో ఎలా స్పందిస్తారని చర్చనీయాంశంగా మారింది.

# నీటి మళ్లింపు యత్నాన్ని అడ్డుకున్న రైతులు..!





కాలువ గట్టుపై గస్తి నిర్వహిస్తున్న నింబగల్లు, వ్యాసాపురం గ్రామాల రైతులు,: రైతుల మధ్య వాగ్వాదం దృశ్యం

**- నింబగల్లు గ్రామ సమీపంలో హంద్రీనీవా వంకవద్ద ఉద్రిక్తత**
**- హంద్రీనీవా అధికారుల సమక్షంలోనే రైతుల మధ్య వాగ్వాదం**
**- మీరు తీసుకెళితే మా పరిస్థితేమని ప్రశ్నించిన స్థానిక రైతులు**



నీటి మళ్లింపు చేయడానికి అవకాశంవున్న డీ2 డిస్టిబ్యూటర్యీ





జీబీసీ కింద సాగులోవున్న మిరప, జొన్న పంటలు

**ఉరవకొండ, డిసెంబర్ 17 ప్రభాతవార్త** హంద్రీనీవా కాలువ నీటిని వంక ద్వారా జీబీసీకు మళ్లించుకోవడానికి విడపనకల్లు మండలానికి చెందిన రైతులు చేసిన ప్రయత్నాన్ని ఉరవకొండ మండలం నింబగల్లు, వ్యాసాపురం, దర్గాహొన్నూరు తదితర ప్రాంతానికి చెందిన రైతులు అడ్డుకున్నారు. విడపనకల్లు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ఆదివారం ఉదయం పెద్దఎత్తున మండల పరిధిలోని నింబగల్లు గ్రామ శివారు హంద్రీనీవా కాలువ వంకవద్దకు చేరుకోగా విషయం తెలుసుకున్న స్థానిక రైతులు అక్కడికి చేరుకొని అప్పటికే అక్కడికి డీఈఈ, ఏఈఈలతో కలిసి వచ్చిన హంద్రీనీవా ఈఈ రామక్రిష్ణయాదవ్ సమక్షంలోనే ఇరు ప్రాంతాల రైతుల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం చోటు చేసుకుంది. మీరు హంద్రీనీవా కాలువ నీటిని జీబీసీ ద్వారా మళ్లించుకొనిపోతే డీ2 డిస్ట్రిబ్యూటరీ పరిధిలోని నింబగల్లు, వ్యాసాపురం, రాయంపల్లి, దర్గాహొన్నూరు గ్రామాల పరిధిలో దాదాపు 6వేల ఎకరాల్లో సాగులోవున్న మిరప, వరి పంటలకు నీరందక తాము నష్టపోవాల్సి వస్తుందని విడపనకల్లు మండల రైతులకు స్పష్టం చేశారు. దీంతో స్పందించిన విడపనకల్లు మండల రైతులు జీబీసీ కింద 30వేల ఎకరాల్లో పంటలు సాగులో ఉన్నాయని సహకరించాలని కోరగా అందుకు ఈ ప్రాంత రైతులు ససేమిరా అన్నట్లు సమాచారం. అయితే హంద్రీనీవా అధికారుల పరిస్థితి ముందు నుయ్యి, వెనుక గొయ్యిగా మారడంతో ఎవరికీ ఏమీ చెప్పలేక సమమతమైనట్లు తెలుస్తోంది. ఇదిలావుండగా హంద్రీనీవా కాలువకు ఎప్పటివరకు నీరు వస్తాయి. నీటి మళ్లింపునకు ప్రభుత్వం, జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారా అన్న విషయమై కూడా స్పష్టత కరువైంది. కాగా విడపనకల్లు మండలానికి చెందిన రైతులు నీటిని ఎక్కడ మళ్లించుకొని పోతారోనని నింబగల్లు, రాయంపల్లి, వ్యాసాపురం, దర్గాహొన్నూరు తదితర గ్రామాల రైతులు నీటి మళ్లింపునకు అవకాశ ఉవ్వున్న వంక ప్రాంతంలో రాత్రి మొదలు తెల్లవారుజాము వరకు గస్తి నిర్వహిస్తుండటం విశేషం.

**హంద్రీనీవాకు ఎప్పటివరకు నీరు వస్తాయన్న విషయమై స్పష్టత కరువు :** హంద్రీనీవా కాలువకు ఎప్పటివరకు నీరు వస్తాయన్న విషయమై స్పష్టత కరువవుతోంది. తెలంగాణ విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించిన క్రమంలో కాలువకు డిసెంబర్ నెలాఖరు వరకు మాత్రమే వచ్చే అవకాశాలు అన్నాయని సంబంధిత అధికారి ఒకరు చెబుతున్నారు. హంద్రీనీవా నీటిని జీబీసీకు మళ్లించే విషయం తమ పరిధిలో లేని అంశమని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అనుసంధానం ఇప్పుడున్న పరిస్థితుల్లో అంత సులువేమీ కాదని అంటున్నట్లు తెలియవచ్చింది.

**అగమ్య గోచరంగా 30వేల ఎకరాల్లో సాగైన పంటల పరిస్థితి :** జీబీసీ కింద విడపనకల్లు మండలంలోని వివిధ గ్రామాల పరిధిలో 30వేల ఎకరాల్లో సాగులోవున్న మిరప, వరి, మొక్కజొన్న తదితర పంటల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. తుంగభద్ర జలాశయంలో నీటి లభ్యత తక్కువగా ఉండటంతో హెచ్ఎల్‌సీ ప్రధాన కాలువకు ఇదివరకే నీటిని నిలిపివేసిన విషయం తెలిసింది. దీంతో ఆయకట్టు రైతులు తమ పంటలను కాపాడుకోవడానికి ప్రయత్నాలు చేస్తూనే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం పూత, కాయ దశలోవున్న పంటలు చేతికందాలంటే పంటలకు ఒకటి రెండు తడుల నీరు అందించాల్సిన అవసరం ఉంది.

# రూరల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

## ముగ్గురు మృతి,ఒక్కరికి గాయాలు



లారీని వెనుక నుంచి ఢీకోట్టీన ఐచర్ వాహనం.

ఐచర్ వాహనంలో ఇరుకుపోయిన మృతదేహాలు.



**అనంతపురం రూరల్,డిసెంబర్17 ప్రభాతవార్త:** అనంత రూరల్ మండలం చిన్నంపల్లి గ్రామ సమీపంలో ఆదివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుని ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికిక్కడే మృతి చెందగా,ఈ ప్రమాదంలో ఒక్కరికి గాయాలు అయ్యాయి.రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి చిన్నంపల్లి సమీపంలో రాళ్ల లోడుతో ఉన్న లారీ పక్కన నిలిపి ఉంచడం జరిగిందని అనంత వైపు నుంచి కళ్యాణదుర్గంకు వెళుతున్న ఖాళీ ఐచర్ వాహనం అగి ఉన్న లారీని వెనుక వైపు నుంచి వేగంగా వచ్చి ఢీకోనడంతో ఐచర్ వాహనంలో ఉన్న నాలుగు వ్యక్తులు ఉండగా ఐచర్ డ్రైవర్ ప్రశాంత్,హమాలీలు మహాలింగ,లింగరాజులు అక్కడిక్కడే మృతి చెందగా ఐచర్ క్లీనర్ సుభాష్ చంద్రబోస్ తీవ్రంగా గాయపడగా ప్రభుత్వ ఆసుపత్రి నైట్ డ్యూటీ పోలీసులు తరలించారు.మృతులు కర్ణాటక రాష్ట్రం హిరియూరుకు చెందిన వారు అని మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచడం జరిగిందని ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పార్టీ బలోపేతం కోసం కృషి చేయండి

**- అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్దాం**
**- అనుబంధ సంఘాల నాయకులకు సూచించిన ఎమ్మెల్యే అనంత**



ఎమ్మెల్యే అనంతను సత్కరిస్తున్న మహిళా నేతలు

**అనంతపురం సిటీ, డిసెంబర్ 17 ప్రభాతవార్త** రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మరోమారు పార్టీ గెలుపే ధ్యేయంగా పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని అనుబంధ సంఘాల నాయకులకు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. ఇటీవల వైసీపీ అనుబంధ కమిటీలలో నియమితులైన సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని కలిసి పూలమాలలతో సత్కరించి శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. పార్టీలో పనిచేసేవారికి సముచిత స్థానం కల్పిస్తామని పేర్కొన్నారు. దేవంలో ఎక్కడా లేని విధంగా ముక్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రనజలకు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అందిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేస్తున్న ఘనత వైసీపీ ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందన్నారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు నగరంలో రూ.800 కోట్లు వెచ్చించి అభివృద్ధి చేశామన్నారు. మనం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులతోపాటు పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమావేశాలంటే తమాషాగా ఉందా..

**- ప్రజల జీవితాలతో మీ నిర్లక్ష్యంతో ప్రజల ప్రాణాలతో ఆడుకుంటారా.. - పనిచేసే ఉద్యోగులే జిల్లాలో ఉండండి.. - జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ ఆగ్రహం**



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

**అనంతపురం సిటీ, డిసెంబర్ 17 ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే సమావేశాలు అంటే మీ కంత తమాషాగా ఉందా అంటూ అధికారుల తీరుపై జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ సమావేశ భవనంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన ప్రణాళిక, ఆర్థిక గ్రామీణ అభివృద్ధి విద్య, వైద్యం పనులు స్థాయి సంఘాల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయాశాఖలలోని పనుల పురోగతి, అమలు అవుతున్న సంక్షేమ పథకాల తీరు గురించి చర్చించారు. ఈసందర్భంగా ఆర్ అండ్‌బి శాఖపై జరిగిన సమీక్ష సమావేశం సందర్భంగా కంబదూరు, శెట్టూరు, లేపాక్షి జడ్పిటిసిలు తమ ప్రాంతాల్లోని సమస్యలను ప్రస్తావించారు. కంబదూరు, కళ్యాణదుర్గం మధ్యరోడ్లు అద్వానంగా ఉన్నపరిస్థితివల్ల ఇటీవల ఒకచిన్నారి ప్రాణం కోల్పోయిందని వివరించారు. జడ్పిటిసి సభ దృష్టికి తీసుకొచ్చారు. అదే విధంగా శెట్టూరు, కళ్యాణదుర్గం రోడ్డు మెయింటెనెన్స్ పనుల్లో భాగంగా ఒక్క రోజులోనే రోడ్డుకు ఇరువైపులా ముళ్లకంపలను నామమాత్రంగా తొలగించి నిధులు డ్రా చేసే ప్రయత్నం జరుగుతోందని జడ్పిటిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆ శాఖ ఉన్నతాధికారులు సమావేశానికి గైర్హాజరు అవడంతో కింది స్థాయి సిబ్బంది సమావేశానికి హాజరైన తీరును గుర్తించి జడ్పి చైర్మన్ సంబంధిత శాఖల అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు పనులు లేక సమావేశాలకు వస్తారా అని ప్రశ్నించారు. 15 రోజుల ముందుగానే సమావేశం గురించి సమాచారం అందించినా అధికారులు ఏ విధంగా నిర్లక్ష్యంగా ఉంటారన్నారు. పని చేసే ఉద్యోగులే జిల్లాలో ఉండాలని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే సరెండర్ చేస్తామని హెచ్చరించారు. సమావేశానికి రాని అధికారులకు నోటీసులు ఇవ్వాలని డిప్యూటీ సీఈఓను ఆదేశించారు. ఉద్యోగులు బాధ్యతా యుతంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లాలో సమస్యల పరిష్కారం దిశగా ప్రజాప్రతినిధులు తీసుకొచ్చే అంశాలను నమోదు చేసుకుని వాటి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అదే విధంగా అదనపు సమావేశ భవనంలో జడ్పిటిసి మహేష్ అధ్యక్షతన వ్యవసాయం స్థాయి సంఘం సమావేశం జడ్పి వైస్ చైర్మన్ నాగరత్నమ్మ అధ్యక్షతన సాంఘీక సంక్షేమం హసీనా అధ్యక్షతన, స్త్రీ సంక్షేమం సమావేశాలను నిర్వహించారు. జిల్లాలో ఆయా అంశాలలో ప్రజలకు మేలు జరిగేలా చూడాలని ఆయా శాఖల అధికారులు వారిని ఆదేశించారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 17-12-2023 PM 10:38 Page 1



## దుర్గమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

**కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



విగ్రహ ప్రతిష్టకు హాజరైన ఉమా మహేశ్వరనాయుడు

మండలంలోని గోళ్ల గ్రామ ప్రజలు, తేదేపా నాయకులు ఆహ్వానం మేరకు శ్రీశ్రీశ్రీ దుర్గమ్మదేవి విగ్రహప్రతిష్ట సందర్భంగా కళ్యాణదుర్గం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వర నాయుడుకు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని అనంతరం తన వంతు సాయంగా చంద్రన్న స్ఫూర్తితో ఉమన్న 20వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీజ్ చేసినవాటిని బహిరంగ వేలం

**గుమ్మఘట్ట, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

గుమ్మఘట్ట పట్టణ పోలీసు స్టేషన్ సిఆర్ నెంబర్ 15/2021 కేసులో సీజ్ చేయబడిన 92 రకాల పేలుడు వస్తువులను ఈ నెల 19వ తేదిన మాగ్జిన నెంబర్ 01, కురుగుంట గ్రామం, అనంతపురం రూరల్ మండలం, జిల్లా నుంచి బహిరంగ వేలం వేయబడును. మాగ్జిన్ లైసెన్స్ గలవారు 30వేలు ధరావత్తు రుసుమును చెల్లించి వేలములో పాల్గొనవచ్చు. పూర్తి వివరాల కోసం గుమ్మఘట్ట పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీసు ఎ.సునీతను సంప్రదించగలరని తెలియజేశారు.

## విద్యార్థులకు ఆల్‌ఇన్ వన్ పుస్తకాలను అందించిన బద్దే నాయక్

**శెట్టూరు, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలను అందజేస్తున్న దృశ్యం

సమాజ అభివృద్ధి జరగాలంటే విద్య ఒక్కటే మార్గం అని విశిష్ట సేవా అవార్డు గ్రహీత ఉపాధ్యాయుడు బద్దేనాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులకు ఇంగ్లీష్ బేసిక్ సంబంధించిన ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 120 మంది విద్యార్థులకు 11వేలు విలువ జేసే పుస్తకాలను అందజేశామన్నారు. విద్య కోసం తన వంతుగా సాయం చేస్తూనే ఉంటానన్నారు. త్వరలోనే ఒక ట్రస్టు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన ప్రకటన చేశారు. ముమ్మందు విద్యార్థుల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు.

## శ్రీ దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ట

**కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పిస్తున్న దృశ్యం

శ్రీ దుర్గమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గోళ్ల వెంకటేషులు దంపతులు పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం గ్రామంలో అమ్మవారిని ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## టిడిపి విస్తృతస్థాయి మండల సమావేశం

**కుందుర్పి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న మండల కన్వీనర్ ధనుంజయ

మండల కేంద్రంలో టిడిపి మండల కార్యాలయాన్ని కళ్యాణదుర్గం టిడిపి ఇన్‌చార్జ్ ఉమామహేశ్వర్ నాయుడు టిడిపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీని ప్రజల్లోకి మరింత ముందుకు తీసుకెళ్లాలని ఉద్దేశ్యంతో ఈ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం టిడిపి నిర్వహించిన విస్తృతస్థాయి మండల సమావేశంలో కుందుర్పి మండల కన్వీనర్ ధనుంజయ మాట్లాడుతూ.. గడిచిన నాలుగున్నర ఏళ్ల కాలంలో ఈ వైసిపి ప్రభుత్వం టిడిపి కార్యకర్తలను, నాయకులపై ఎన్నో అక్రమ కేసులను బనాయించి ఎన్నో ర కాల అవమానాలను కలిగించిన వాటిని ధైర్యంగా ఎదుర్కొన్నారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న వేళ టిడిపి పార్టీని ప్రజల్లోకి మరింత బలోపేతం చేసేందుకు మండలంలోని కార్యకర్తలు, నాయకులు తమలో విభేదాలను పక్కనపెట్టి అందరం ఒక్కటై ఎలాగైనా మన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ వైసీపీ ప్రభుత్వం అరాచకాలు చెప్పలేనంతగా ఉన్నాయి. దుర్మార్గాలు దోపిడిలు గంజాయి ఇలా ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు ఎన్నో అవలంబిస్తూ జగన్‌మోహన్‌రెడ్డి అరాచక పాలన సాగిస్తున్నారన్నారు.

## జిల్లా క్రిస్టియన్ మైనార్టీ విభాగంలో ప్రభాకర్,విల్సన్‌లకు చోటు

**కంబదూరు,డిసెంబర్ 17,ప్రభాతవార్త:**



ప్రభాకర్,



విల్సన్

వైయస్సార్‌సిపి అనంతపురం జిల్లా క్రిస్టియన్ మైనార్టీ విభాగంలో కంబదూరు మండల కేంద్రానికి చెందిన సి అండ్ ఐ జి మిషన్ చర్చ్ మాజీ సెక్రటరీ ప్రభాకర్, యువనాయకులు విల్సన్‌లకు చోటు దక్కింది. తనపై నమ్మకం ఉంచి అధిష్టానం జిల్లా క్రిస్టియన్ మైనార్టీ విభాగంలో సహాయ కార్యదర్శులుగా నియమించడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## ఎస్టీ సెల్ విభాగంలో గంగాధర్‌కు చోటు

**కంబదూరు,డిసెంబర్ 17,ప్రభాతవార్త:**



గంగాధర్

వైయస్సార్‌సిపి అనంతపురం జిల్లా ఎస్టీ సెల్ విభాగంలో కంబదూరు మండల కేంద్రానికి చెందిన యువ నాయకులు గంగాధర్‌కు చోటు దక్కింది. తనపై నమ్మకం ఉంచి అధిష్టానం ఎస్టీ సెల్ట్ జిల్లా సహాయ కార్యదర్శిగా నియమించడంతో హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడు తూ సీఎం జగన్‌మోహన్‌రెడన్‌రెడ్డికి, మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## ఎస్సీ సెల్ విభాగంలో క్రాంతికుమార్‌కు చోటు

**కంబదూరు,డిసెంబర్ 17,ప్రభాతవార్త:**



క్రాంతికుమార్

వైయస్సార్‌సిపి అనంతపురం జిల్లా ఎస్సీ సెల్ విభాగంలో కంబదూరు మండల కేంద్రానికి చెందిన యువ నాయకలు క్రాంతి కుమార్ చోటు దక్కింది. తనపై నమ్మకం ఉంచి అధిష్టానం ఎస్సీ సెల్ విభాగంలో సహాయ కార్యదర్శిగా నియమించడంతో హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## విశ్రాంతి ఉద్యోగులు దేశానికి ఆస్తుల లాంటి వారు..

**- విశ్రాంతి భవనానికి రూ.25000 ఆరిర్థక సాయం**

**- వాల్మీకి ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు డిఎన్ మూర్తి**

**కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



విశ్రాంత భవనానికి విరాళం అందజేస్తున్న దృశ్యం

విశ్రాంతి ఉద్యోగులు దేశానికే ఆస్తులు లాంటి వారు అని వారి అనుభవాన్ని మనం పంచుకోవా లని వాల్మీకి ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు డిఎన్‌మూర్తి పేర్కొన్నారు. ఆదివారం విశ్రాంతి ఉద్యోగుల దినో త్సవం వేడుకలు ఆ సంఘం ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాల్మీకి ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు డిఎన్ మూర్తి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ.. పెన్షనర్స్ డే అనేది మన పెన్షనర్లు దేశానికి, ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేస్తుందన్నారు. పెన్షనర్లు ఒక దేశానికి చాలా విలువైన ఆస్తులు, ఎందుకంటే వారు ఎక్కడా దొరకని అత్యుత్తమ వనరు అని అన్నారు. వారి అనుభవమే వారి సంపద అన్నారు. రాబోయే, ఇప్పటికే ఉన్న తరాలు ఏ దైనా విలువైన కారణం కోసం వారి వనరులను ఉపయోగించుకోవచ్చన్నారు. భారతదేశంలోని పింఛనుదారులను పురస్కరించుకుని, ప్రతి సంవత్సరం డిసెంబర్ 17వ తేదిని పంఛనుదారుల దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. 1983 నుంచి , ప్రతి సంవత్సరం డిసెంబర్ 177ని పెన్షనర్స్ డేగా పాటిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు శివప్రసాద్, తిప్పేస్వామి, వనం అంజినప్ప, మారెప్ప, నాగరాజు, ఫక్రుద్దీన్, వాహబ్ ఖాన్, పాలనాయక్, డాక్టర్ రాయలు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐగా యువరాజ్ బాధ్యతల స్వీకరణ

**కంబదూరు,డిసెంబర్ 17,ప్రభాతవార్త:**



ఎస్ఐ యువరాజ్

మండల పోలీస్ స్టేషన్ ఎస్ఐగా యువరాజ్ ఆదివారం భాద్యత స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడు తూ కంబదూరు మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నా రు. అసాంఘిక కార్యక్రమాలు జూదం, అక్రమ మధ్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సాధిస్తామని మీడియాకు తెలిపా రు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ విజయ భాస్కర్ రాజు అనంతపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు.

## అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా..

**-లేపాక్షి వీవర్స్‌కాలనీలో పాత బాలాజీ పాఠశాల ప్రాంగణం**

**లేపాక్షి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



పాత బాలాజీ విద్యా విహార్ పాఠశాల

మండల కేంద్రమైన లేపాక్షి వీవర్స్ కాలనీలోని పాత బాలాజీ విద్యా విహార్ పాఠశాల భవన ప్రాంగణం అసాంఘిక కార్యక లాపాలకు అడ్డాగా మారినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివరాలు ఇలా వున్నాయి. 40 ఏళ్ల క్రితం వీవర్స్‌కాలనీ ఏర్పాటు చేసిన సమయంలో లేపాక్షిలోని ఉద్యోగులు సీనియర్ సిటిజన్‌లు వీవర్స్‌కాలనీలో ఓపెన్‌ప్లేస్‌లో రిక్రియేషన్ క్లబ్ ఏర్పాటు చేసుకున్నారు. ఆ తరువాత కొందరు ఓ కమిటీగా ఏర్పడి ఆ రిక్రియేషన్ క్లబ్ భవనాన్ని బాలాజీ విద్యా విహార్ పాఠశాల యాజమాన్యానికి అప్పగించారు. కొన్ని సంవత్సరాల తరువాత కొన్ని అనివార్య కారణాల వల్ల పాఠశాల కూడా మూతపడింది. అప్పటి నుండి ఆ ప్రాంతంలో కొందరు యువకులు ఆ పాఠశాల భవనంలో వుంటూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు పలు ఆరోపణలు వున్నాయి. ప్రధానంగా సాయంత్రం సమయంలో పలువురు యువకులు ఆ భవనంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు సమాచారం. పలు సందర్భాల్లో అక్కడకు చేరిన వారి మధ్య తగాదాలు రావడం, ఇతరులతో తగాదా పడ్డ సంఘటనలు చోటు చేసుకున్నట్లు కూడా విమర్శలు వున్నాయి. అక్కడకు చేరిన యువకులకు ఎవరు ఎలాంటి సలహాలు ఇచ్చినా వారితో కూడా గొడవలు పెట్టుకున్న సంఘటనలు అనేకం వున్నట్లు తెలుస్తోంది. ఆ ప్రాంతంలో జరిగే అసాంఘిక కార్యకలాపాలపై ముందుకు వచ్చి చెప్పేందుకు కూడా ఆ ప్రాంతవాసులు ఒకింత భయాందోళనకు గురవుతున్నట్లు తెలుస్తోంది. సాయంత్రం సమయంలో ఈ ప్రాంతంలో పోలీసులు తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా వుందని పలువురు పేరొ ్కంటున్నారు. ఈ విషయంపై పోలీసులు కఠినంగా వ్యవహరించి ఈ ప్రాంతంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా వుందని పలువురు పేర్కొంటున్నారు.

## ఘనంగా కనకదాసు జయంతి వేడుకలు...

**కణేకల్లు, డిసెంబర్ 17 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో ఆదివారం కనకదాసు జయంతి వేడుకలు కురుబ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాక్టర్ పై కనకదాసు చిత్రపటాన్ని అలంకరించి పట్టణ పురవీధుల గుండా మేల తాళాలతో బాణాసంచ పేలుస్తూ అంగరంగ వైభవంగా ఊరేగింపు చేపట్టారు. అనంతరం కురుబ సంఘం గౌరవ అధ్యక్షులు అలూరు చిక్కన్న మాట్లాడుతూ కనకదాసు తన పాటలతో దేవుని మెప్పించిన మహాత్ముడని పేర్కొన్నారు. కురుబ కులస్తులందరూ అన్నదమ్ములుగా ఏకధాటిపై ఉంటూ, కక్షలకు, గోడవలకు దూరంగా ఉంటూ కురుబల అభ్యున్నతికి తోడ్పడాలని, కురుబల ఆరాధ్యదైవం కనకదాసు చూపిన మార్గంలోనే మనమందరం ముందుకు సాగాలని కురుబ కులస్థులకు పిలుపునిచ్చారు. ఈ క్యాక్రమంలో కురుబ సంఘం నాయకులు అలూరు చిక్కన్న, కవిత నరసింహులు, ఎస్.కె.మల్లికార్జున, తిమ్మరాజు, కోరి నాగరాజు, కోరి గోవర్ధన్, ఆదినారాయణ, టైలర్ చిక్కన్న, మంజు తదితరులు పాల్గొన్నారు.



కనకదాసు చిత్రపటాన్ని ఊరేగిస్తున్న దృశ్యం..

## సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాలు చేపడతాం... మండల కార్యదర్శి గౌస్‌పీర

**కణేకల్లు, డిసెంబర్ 17 ప్రభాతవార్త:**



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు...

మండలంలోని సిపిఐ కార్యాలయంలో ఆదివారం మండల కార్య వర్గ సమావేశం నిర్వహించారు. పార్టీ అభివృద్ధి మండల వ్యాప్తంగా అన్ని సమస్యల పైన చర్చ జరిగింది. ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాలు ఉదృతం చేస్తామని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గౌస్‌పీర్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కార్యదర్శి గౌప్‌పీర్, పట్టణం కార్యదర్శి కే.మహబూబ్‌బాషా అధ్యక్షతన నిర్వహించారు. కణేకల్లు టౌన్ 41సర్వే నంబర్లు విద్యుత్ స్తంబాలు, సిసిరోడ్లు నిర్మాణం, అనేకమైన మౌలిక వసతులు సమస్యలను పూర్తిగా శాశ్వతంగా పరిష్కరించాలని అందులో భాగంగా కణేకల్లు మండలం హెచ్‌ఎల్‌సి కాలువ పనులు వేగవంతం చేయాలన్నారు. కణేకల్లు మండలంలో వరి ధాన్యం పండిస్తున్న ఈ ప్రాంతంలోని గత వ్యాపారస్తులు మరియు దళారులను ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విక్రయాలు చేసుకుని క్రషింగ్ చేయించి బియ్యాన్ని ప్రభుత్వం కేటాయించిన బియ్యం రేటుకే ప్రజలందరికి అమ్మకాలు జరిగేవని, కానీ ఇప్పుడు ప్రస్తుత వ్యాపారస్థులు గాని, దళారులు గానీ, ఏ ఒక్క కిలో ధాన్యం కొనుగోలు చేయడం లేదని, రైస్ మిల్లు యజమానులే రైతుల దగ్గరికి వెళ్లి ధాన్యాన్ని వారే కొనుగోలు చేసుకుని ఆ ధాన్యం రైసుమిల్లులో క్రాసింగ్ చేసుకొని బియ్యాన్ని ఎక్కువ రేటుకు అన్ని మిల్లు యజమానులు సిండికేట్ అయ్యి షేర్ మార్కెట్ రూపంలో ప్రతిరోజు నూరు నుంచి 200పంచుకుంటూ ఈ రోజు ఉన్న ధర రేపు ఉండదని, ఒక రోజుకు ఒకరికి లేక ఇద్దరికి విక్రయం చేసి స్టాకు లేదని చెప్తూ రేపు రావాలని చెప్పుదున్నారన్నారు. అదనంగా భారం మోపుతూ దిక్కుతోచని పరిస్థితి వ్యవస్థగా మారివదని, అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, కాబట్టి తక్షణమే స్థానికంగా ఉన్న తహసీల్దార్ రైస్‌మిల్లు యజమానులపై చర్యలు తీసుకోవాలని, అలా తీసుకోని యడల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాస్తారోకోలు, ధర్నాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి మల్లాశర్మస్, పట్టణ సహాయ కార్యదర్శి కే.మహబూబ్‌బాషా, రైతు సంఘం మండల కార్యదర్శి జెట్టి దాదు, ఇన్సాఫ్, కమిటి ఎగ్జిక్యూటివ్ నెంబర్ కాక్షి జిలాన్, రామనగర్ శాఖ కార్యదర్శి హుసేన్, మాల్యంశాఖ కార్యదర్శి చందా హుసేన్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎస్.ఖలీల్‌సాబ్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కే.శాంతరాజ్, ఇన్సాప్, కమిటి ఎగ్జిక్యూటివ్ నెంబర్ షఫి, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని రైతు దుర్మరణం

**-ద్విచక్రవాహనంలో వెళుతున్న వ్యక్తితోపాటు సహాయకుడికి గాయాలు**

**-కింద పడిన వ్యక్తిపై నుంచి అమాంతం దూసుకెళ్లిన ట్రాక్టర్**

**ఉరవకొండ, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



రోడ్డుప్రమాదంలో మృతి చెందిన కోకా సంజన్న

పట్టణ శివారు రేణిమాకులపల్లి రోడ్డులో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మండల పరిధిలోని నింబగల్లు గ్రామానికి చెందిన రైతు కోకా సంజన్న (55) దుర్మరణం పాలయ్యారు. ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన రాము అనే వ్యక్తి గాయాలపాలయ్యాడు.



ఆసుపత్రిలో గాయపడినవారి దృశ్యాలు

వివరాల్లోకి వెళితే... నింబగల్లు గ్రామానికి చెందిన అంజన్న, రమేష్‌బాబుతో కలిసి ద్విచక్రవాహనంలో ఉరవకొండకు వచ్చి పని చూసుకొని తిరిగి గ్రామానికి వెళుతున్న సమయంలో పట్టణ శివారు రేణిమాకులపల్లి రోడ్డులోని కుమ్మరి కాలనీ సమీపంలో రోడ్డుకు అడ్డంగా కుక్క రావడంతో ద్విచక్రవాహనం అదుపు తప్పింది. దీంతో ఇద్దరూ కిందపడి గాయాల పాలయ్యారు. ఈక్రమంలో గాయపడిన సంజన్నకు సమీపంలోని కాలనీ నుండి వచ్చిన ఒక వ్యక్తి నీళ్లు తాగిస్తున్న క్రమంలో వేగంగా వచ్చిన ట్రాక్టర్ అతనిపై నుంచి దూసుకెళ్లంతో తీవ్రంగా గాయపడి సంజన్న అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంలో వెళుతున్న రమేష్‌బాబుతోపాటు కిందపడ్డ సంజన్నకు నీళ్ళు తాగించడానికి వచ్చిన వ్యక్తి కూడా గాయపడ్డాడు. ఇరువురిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో మృతి చెందిన రైతు అంజన్నకు భార్య లేదని వివాహితులైన ఇద్దరు కుమార్తెలు ఉన్నారని సమాచారం. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి ఘటనపై ఆరా తీస్తున్నారు. కాగా ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్ అక్కడి నుండి పరారీ అయ్యాడు.

## వైసీపీ యువజన విభాగం జిల్లా కార్యదర్శిగా వడ్ల సలీం

**-నియామకపు ఉత్తర్వులు వెలువరించిన పార్టీ కేంద్ర కార్యాలయం**

**ఉరవకొండ, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



వైసీపీ యువజన విభాగం జిల్లా కార్యదర్శి వడ్ల సలీం

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా కార్యదర్శిగా ఉరవకొండ పట్టణానికి చెందిన వడ్ల సలీం నియమితులయ్యారు. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ అనుబంధ యువజన విభాగం జిల్లా కమిటీను కేంద్ర కార్యాలయం ఆదివారం ఒక ప్రకటన ద్వారా విడుదల చేసింది. ఈ సందర్భంగా వడ్ల సలీం మాట్లాడుతూ తనపై నమ్మకముంచి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ యువజన విభాగం మరింత బలపడేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాయదుర్గం నియోజకవర్గంలో కణేకల్లు మండల స్థాయి(ఆర్‌వైఎస్ఎల్)క్రికెట్ టోర్నమెంట్ పోటిలు...

**కణేకల్లు, డిసెంబర్ 17 ప్రభాతవార్త:**

రాయదుర్గం యూత్ స్పోర్ట్స్ లీగ్(ఆర్‌వైఎస్ఎల్) క్రికెట్ టోర్నమెంట్ పేరిట(సెన్సన్-3) రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి తనయుడు కాపు ప్రవీణ్‌రెడ్డి నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నమెంట్ గురువారం జరగనున్న పుట్టినరోజు సందర్భంగా ఈ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంబిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయి నిర్వహించబడిన క్రికెట్ టోర్నమెంట్లో మండలాల్లో వారు మాత్రమే పాల్గొనాలన్నారు. ఏ మండలం క్రిడాకారులు ఆ మండలంలోని జట్టును నమోదు చేసుకోవాలని, మ్యాచ్ ఎంట్రిఫీజ్ రూ.500, టిఎం పేరు నమోదు చేసుకునే చివరితేదీ డిసెంబర్ 19సాయంకాలం 6గంటల వరకు అవకాశం ఉంటుందన్నారు. కణేకల్లు మండల పరిధిలోని వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించాలని ఆర్య హంపి సెల్ నెంబర్ 9642996328, శివయ్య 8790106507, లోకేష్‌రెడ్డి 6304243754, ఉదయ్ 8374846416 నెంబర్లకు తెలియజేయాలని, వారి వారి వివరాలు గ్రామ పరిధిలో ఉన్న క్రికెట్ జట్లు పేరు నమోదు చేయించుకోవాలని మ్యాచ్ నిర్వాహకులు తెలలిపారు.

## రజకులకు ప్రత్యేక చట్టం తెస్తాం

**- మాజీ మంత్రి పల్లె**

**పుట్టపర్తి టౌన్, డిసెంబర్ 17, ప్రభాతవార్త :**



సమావేశంలో మాట్లాడుతున్న పల్లె

ఎస్సీ, ఎస్టీ చట్టంలాగ రజకులకు ఉపయోగపడే విధంగా ప్రత్యేక చట్టం తెస్తామని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి రజకులకు హామీ ఇచ్చారు. ఆదివారం టిడిపి కార్యాలయంలో రాష్ట్ర రజక సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ గుర్రపుశాల రామక్రిష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న పల్లె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రత్యేక చట్టం తీసుకువస్తామని దోపిడీ పాలనకు చరమగీతం పాడుదామన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి తిరిగి పార్టీకి పూర్వవైభవం తీసుకురావాడానికి ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలన్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు వేలకొద్ది దోభీఘాట్‌లు ఆదరణ పథకం ద్వారా ఐరన్ బాక్సులు ఇతర పనిముట్లు ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు. ఈ ప్రభుత్వంలో గూండాయిజం, రౌడీయిజంతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోందన్నారు. ఇసుక, మద్యం మాఫియా, భూ కబ్జాలకు పాల్పడుతూ కోట్లాది రూపాయలు దోచుకుంటున్నారన్నారు. రాక్షస పాలనకు అంతిమ గడియలు దగ్గర పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో రజక సాధికారిక రాష్ట్ర డైరెక్టర్ రామచంద్ర, తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి అంబులెన్స్ రమేష్, మాల్యవంతం నారాయణ స్వామి, ఆంజనేయులు, రామాంజినేయులు, ఓబుళేసు, రాధమ్మ, క్రిష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల్లపై జగన్ ఉక్కు పాదం మోపడం సిగ్గు చేటు

**మడకశిర టౌన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

రాష్ట్రంలో అంగన్‌వాడీలపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఉక్కుపాదం మోపడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. ఆదివారం పట్టణంలోని బాలాజీ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడు తూ.. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించామని ప్రజాస్వామ్యంగా పోరాటం చేస్తున్న అంగన్‌వాడీలపై కక్షగట్టి ఉక్కుపాదం మోపడం జగన్‌రెడ్డికి నిరంకుశ పెట్టుబడి దారి విధానాలకు నిదర్శనం అన్నారు. అంగన్‌వాడీలు చేసిన తప్పేంటి..? తనను మించిన మహిళ పక్షపాతి ఎవరూ లేరు అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు దంచి కొట్టి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీలపై లాఠీచార్జ్, అక్రమ కేసులు, నిర్బంధనలు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. అంగన్‌వాడీ సెంటర్లు బద్దలు కొట్టే అధికారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఎవరిచ్చారు అని ప్రశ్నించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నడుపుతుంది ప్రభుత్వమా లేక ప్రైవేట్ సైన్యమా అని ప్రభుత్వంపై మండిపడ్డారు. తెలంగాణ కంటే ఎక్కువ జీతాలు ఇస్తానని మాయ మాటలు చెప్పి తీరా అధికారంలోకి రాగానే మాట తప్పిన సీఎం జగన్‌రెడ్డిని అంగన్‌వాడీలు ప్రశ్నించడం తప్పేల అవుతుందన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో అంగన్‌వాడీలకు జీతాలు పెంచిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. తక్కువ బడ్జెట్ ఉన్నప్పటికీ చంద్రబాబు అంగన్‌వాడీలకు జీతాలు పెంచే సంక్షేమం అందించారని 2014 నాటికి అంగన్‌వాడీలు జీతం రూ.4,200 కాగా రూ.10,500కు పెంచారు. అంటే ఏకంగా 6,300 నుంచి వారికి ఆర్థిక చేయూత అందించమన్నారు. చంద్రబాబు కంటే ఎక్కువ బడ్జెట్ ఉన్నప్పటికీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీలను మోసం చేశారని కేవలం రూ.వెయ్యి, పెంచి చేతులు దులుపుకున్నారన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో మానవ వికాస కేంద్రాలుగా పని చేసిన అంగన్‌వాడీ కేంద్రాలు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అసమర్థ పాలనతో సమస్యల వలయంలో చిక్కుకొని విలవిలలాడుతుం దన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం నాడు నేడు కింద వేల కోట్లు ఖర్చు పెట్టి అంగన్‌వాడీ కేంద్రాలను ఆధునీకరిస్తామని ఉదర గొట్టడంతోనే ఐదేళ్లు గడిపేసారన్నారు. అంగన్వఆడీ కార్యకర్తలకు కనీస వేతనం 26వేల రూపాయలు చేయాలన్నారు. సీనియర్టీ ప్రకారం వేతనాలు ఇవ్వాలన్నారు. సు ప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ ఇవ్వాలన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల డిమాండ్లకు టిడిపి పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందన్నారు. రానున్నది టిడిపి ప్రభుత్వమే చంద్రన్న ముఖ్యమంత్రి క ఆగానే అంగన్‌వాడీ డిమాండ్లు పరిష్కరిస్తామని వారి సంక్షేమానికి పూర్తి చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్ సర్పంచు బాలేపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయంగా ఎదగాలంటే బీసీలలో ఐక్యత ముఖ్యం

**పుట్టపర్తి టౌన్, డిసెంబర్ 17, ప్రభాతవార్త :**



ఐక్యతచాటుతున్న బిసి నాయకులు

బసీలు రాజకీయంగా ఎదగాలంటే అందరూ ఐక్యత కావాల్సిన సమయం ఏర్పడిందని బీసి నాయకులు పిలుపు నిచ్చారు. ఆదివారం పుట్టపర్తిలోని శిల్పారామంలో బీసి అఖిలపక్ష నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసి నాయకులు కొట్టాల శ్రీరాములు, సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ... బీసిలలో వివిధ వర్గాలుగా విడిపోయి ఐక్యత లోపించిందని అందరూ ఏకమైతే రాజకీయంగా ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. రాజకీయంగా ఎదగడానికి అన్ని జిల్లాల వారిగా కమిటీలు వేసి బలోపేతానికి కృషి చేస్తామన్నారు. జనవరిలో జిల్లా కే ంద్రమైన పుట్టపర్తిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఏ పార్టీ అయితే బీసిలకు రాజకీయంగా తగిన గుర్తింపు ఇస్తుందో వచ్చే ఎన్నికల్లో వారికే తమ మద్దతు తెలియచేస్తామన్నారు. బీసిలలో ఐక్యత లేనందువల్ల అన్ని రాజకీయ పార్టీలు నామమాత్రపు పదవులు ఇస్తూ ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతేంద్ర, గౌరవ సలహాదారుడు శివప్ప, గౌరవాధ్యక్షుడు గఫూర్‌సాబ్, ప్రధాన కార్యదరి ్శ పవన్‌కళ్యాణ్; రవీంద్ర సుధాకర్, కేశప్ప, నరేష్, ఆదినారాయణ, లావణ్య, శా ్యమల తదితరులు పాల్గొన్నారు.

## నేడు విప్రమలై నరనరసింహస్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యం షష్ఠి...

**రాయదుర్గం, డిసెంబర్ 17 ప్రభాతవార్త:**

మండలంలోని మల్లాపురం గ్రామం వద్ద వెలసిన శ్రీ నవ నరసింహస్వామి ఆలయంలో నేడు(సోమవారం) ఉదయం 6.30నిమిషాలకు శ్రీ సుబ్రహ్మణ్యం షష్టి సందర్భంగా శ్రీ నవ నాగ దేవతలకు పుణ్యాహం, పంచామృత అభిషేకం, మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి సభ్యులు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే పూజలు అనందరం తీర్థప్రసాదాలు పంచిపెడుతున్నట్లు తెలిపారు. కావున భక్తాదులు ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కమిటి సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## త్వరితగతిన ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకోండి - సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై నిఘా ఉంచండి - వార్షిక తనిఖీల్లో డిఎస్పీ వాసుదేవన్

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 17, ప్రభాతవార్త : పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పుట్టపర్తి డిఎస్పీ వాసుదేవన్ ఎస్సై మల్లికార్జునరెడ్డికి సూచించారు.


సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పీ

వార్షిక తనిఖీల్లో భాగంగా డిఎస్పీ వాసుదేవన్ ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ...రికార్డులను పరిశీలించి, సిబ్బంది పనితీరు పట్ల ఎస్సైను అడిగితెలుసుకున్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల దృష్టా తీసుకోవాల్సిన చర్యలపై నల్లమాడ సిఐ రాజేంద్రనాథ్ యాదవ్, ఎస్సైతో చర్చించామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వాటి పరిధిలో ఉన్న ఓటర్లుతో సమావేశాలు ఏర్పాటు చేసి పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో వివరించడం జరిగిందన్నారు. కేసుల సత్వర పరిష్కారానికి తీసుకోవాల్సి అంశాలపై చర్చి ంచడం జరిగిందన్నారు. అలాగే ట్రాఫిక్ సమస్యలు, ఎక్సైజ్, శాంతిభద్రతల విషయాలపై చేపట్టివలసిన అంశాలపై ఎస్సై, సిబ్బందికి సూచించడం జరిగిందన్నారు.

## అశ్వవాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చిన మణికంఠస్వామి

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 17, ప్రభాతవార్త : మండల పరిధిలోని యంకొత్తపల్లి బండపై వెలసిన శ్రీధర్మశాస్త అయ్యప్ప స్వామి వారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు ఆదివారం శ్రీ మణికంఠస్వామి అశ్వవా హనంపై భక్తులకు దర్శనమిచ్చాడు. ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహిం చి అశ్వవాహనంపై ఆశీనులు చేయించారు. ఈ సందర్భంగా స్వామి వారిని వడ్డివారిపల్లి, కొత్తపలి, ఓడీచెరువులోని వీధుల గుండా స్వామివారిని ఊరేగించారు. భక్తులు అయ్యప్పస్వామికి పుష్పం, కాయ, కర్పూరం సమరి ్ప ంచి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అయ్యప్ప మాలదారులు పాల్గొన్నారు.


అశ్వవానంపై శ్రీ మణికంఠుడు

## అయ్యప్ప భక్తులకు అన్నదానం

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 17, ప్రభాతవార్త : మండల పరిధిలోని యం కొత్తపల్లి బండపై వెలిసిన శ్రీధర్మశాస్త అయ్యప్ప స్వామి ఆలయంలో ఓడీచెరువు మండల కే ంద్రానికి చెందిన లైన్‌మెన్ యర్రదొడ్డి రామాంజినేయులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేపట్టి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఆదివారం లైన్ మెన్ రామాంజి కుటుంబ సభ్యులు దాదాపు 486 మంది అయ్యప్ప మాలదారులకు భిక్ష ఏర్పాటు చేశారు. అన్నదానం నిర్వహించిన రామాంజి కుటుంబ సభ్యులను ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్లతో అయ్యప్ప స్వాములు అభినందనలు తెలియచేశారు. గత 30 రోజులుగా అయ్యప్పస్వామి సన్నిదానంలో మాలదారులకు బిక్ష ఏర్పాటు చేస్తున్నారు.

## కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 17, ప్రభాతవార్త : కనీసం వేతనం రూ 26 వేలు పెంచి సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని కోరుతూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె ఆదివారం 6వ రోజు చేరుకుంది. సిఐటియు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూని యన్ ఆధ్వర్యంలో స్థానిక తహశీ ల్దార్ కార్యాలయం నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకూ అంగన్‌వాడీలు ర్యాలి నిర్వహించారు. అంబేద్కర్ కూడలి లో మానవా హరంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు శ్రీరాములు, అంగన్‌వాడీలు ఆశీర్వాదమ్మ, మణిమాల, ఆదిలక్ష్మమ్మ, జయ మ్మ, శ్యామల, సుహాసిని, లక్ష్మినరసమ్మలు మాట్లాడుతూ... ఆరు రోజులుగా అంగన్‌వాడీలు నిరవధికంగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందిం చకపోవడం బాధాకరం అన్నారు. తెలంగాణా కన్నా అదనంగా జీతాలు ఇస్తానని హామీ ఇచ్చిన జగన్ ఆ హామీని నెరవేర్చడం విఫలం అయ్యార న్నారు. మాట తప్పం అన్న మాట జగనన్న మరచిపోయ అంగన్‌వాడీలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడు తున్నారని మండిపడ్డారు. ఇప్పటికై ప్రభుత్వం స్పందించి న్యాయమైన తమ డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు. కార్యక్రమ ంలో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.


అంబేద్కర్ కూడలిలో మానవహారం

ప్రధాన

## పత్ర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కుమ్మినేటి ఆంజనేయులు దాస్

నల్లచెరువు, డిసెంబర్ 17, ప్రభాతవార్త:

పత్రకులస్తుల నూతన కమిటీ పరిచయ వేదికను ఆదివారం కదిరి సైదాపురం కమ్యూనిటీ భవనం నందు మండల గ్రామాల వారిగా పత్రకులస్తులు హాజరై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు అడ్వకేట్ ఏ.కృష్ణమూర్తి, జిల్లా అధ్యక్షులు కత్తిం వెంకటకృష్ణలు హాజై సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో మండలాలపై సమ స్యలు చర్చించుకొని కమిటీలు ఏర్పాటు చేశారు. జిల్లా ప్రదాన కార్యదర్శి నల్లచెరువు మండలానికి చెందిన కొమ్మినేని ఆంజనేయులు దాస్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాతోటి కులస్తులు నన్నునమ్మి పదవిని కట్టబెట్టినందుకు కుల సంఘానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ కులసమ్యలపై పోరాడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గోనుల గంగులయ్య, ఎన్.రామాంజినేయులు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ టీచర్ రవీంద్ర నాయుడు తదితరులు పత్ర కులస్తులు పాల్గొన్నారు.


కొమ్మినేని ఆంజనేయులు దాస్

## విగ్రహ ప్రతిష్టకు హాజరైన మాజీ ఎమ్మెల్యే అత్తార్


అత్తార్ చాంద్‌బాషాకు స్వాగతం పలుకుతున్న గ్రామ ప్రజలు, మహిళలు


అత్తార్ చాంద్‌బాషాకు దుశ్శాలువ, పూలమాలలతో సత్కరిస్తున్న గ్రామ ప్రజలు

తనకల్లు, డిసెంబర్ 17, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఈతోడు గ్రామంలో పురాతనంగా వెలసిని శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి కదిరి మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అత్తార్ చాంద్‌బాషా హాజరవ్వడం జరిగింది. ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. అనంతరం ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు అత్తార్‌ను దుశ్శాలువతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక తనకల్లు మండలం టిడిపి నాయకులు,కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## శ్రీలక్ష్మీవేంకటరమణ శతకం ఆవిష్కరణ

అమడగూరు, డిసెంబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో స్వర్గీయ గురుగుంట్ల పెద్దసుబ్బయ్య రచించిన శ్రీలక్ష్మీ వేంకటరమణ శతక గ్రంథాన్ని ఆదివారం బాలప్పగారి మలకనారాయణరెడ్డి అధ్యక్ష తన ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బహుగ్రంథ కర్త మలక నారాయణ రెడ్డి, మేక నరసింహారెడ్డి (కదిరి), నారప్ప స్వామి (గోరంట్ల), గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.


గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

## విమర్శకు చరిత్ర సాహిత్యం రెండు కళ్లు కావాలి - ఆచార్య బాలసుబ్రహ్మణ్యం

అనంతపురం, డిసెంబర్ 17 ప్రభాతవార్త బ్యూరో

స్పందన అనంత కరువల వేదిక సౌజన్యంతో ఆంధ్రభారతి ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి) ఆధ్వర్య ంలో డా.అంకె శ్రీనివాస్ రాసిన నాడు-నుడి అస్తిత్వ అనే రెండు విమర్శ పుస్తకాల ఆవిష్కరణ సభ కామర్స్ సెమినార్ హాల్, ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో నిన్న జరిగింది.


విమర్శ పుస్తకాలను ఆవిష్కరిస్తున్న సాహితీవేత్తలు

సభకు అధ్యక్షత వహించిన ఎస్కేయూ తెలుగు ఆచార్యులు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. చరిత్ర సాహిత్య విమర్శకు రెండు కళ్లుగా ఉండాలి. ఈ రెండిటి సమదృష్టి గల విమర్శకుడు డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత సాహిత్య స్వరూపం మారిందని, యువకులు ఎంతో మంది సాహిత్య సృజన చేస్తున్న నేపథ్యంలో అనంతపురం నుంచి వచ్చిన నాణ్యమైన నవతరం విమర్శకుడే అంకె శ్రీనివాస్ అని విశిష్ట అతిథిగా పాల్గొన్న కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత బండి నారాయణ స్వామి తెలియజే శారు. ఎదుగుతున్న యువ సాహిత్య వేత్తలు, పూర్వసా హిత్య వేత్తలకు మధ్య వినమ్రమైన సామరస్య భావం ఏర్పడాలని, అంకె శ్రీనివాస్ తన రచనల ద్వారా అనంత సాహిత్యంలో విమర్శ భవిష్యత్తుకు ఒక వాగ్దానంగా ఎదుగుతున్నారని ఆత్మీయ అతిథిగా పాల్గొన్న స్పందన అనంత కరువుల వేదిక ప్రధాన కార్యదర్శి వి.చంద్రశేఖర్ శాస్త్రి కొనియాడారు. ప్రఖ్యాత చరిత్ర కారులు ఆచార్య నాగోలు కృష్ణారెడ్డి శ్రీనివాస్ రాసిన నాడు నుడి పుస్తకాన్ని విశ్లేషిస్తూ ఈ పుస్తకంలో పరిశోధనకు సంబ ంధించిన అనేక ప్రతిభా విశేషాలు దాగి ఉన్నాయని, రచయిత శ్రీనివాస్ విశిష్టమైన పరిశోధ కుడని అద్భుత మైన నిర్ధారణలు చేశాడని వక్కాణిం చారు. రచయిత శ్రీనివాస్ విశిష్టమైన పరిశోధకుడని, అద్భుతమైన నిర్ధారణలు చేశాడని వక్కాణించారు. రాయలసీమ ప్రాంత అభివృద్ధిని కోరుకునే మనిషజగా శ్రీనివాస్ అస్తిత్వ విమర్శ పుస్తకాన్ని రాశారని తన విశ్లేషణలో ప్రముఖ సాహితీవేత్త కె.నాగేశ్వరచారి తెలియజేశారు. భాషకు, ప్రాచీన సాహి త్యానికి ఎనలేని సేవ చేసి చిలుకూరి దేవపుత్రకు, ఆచార్య పిఎల్ శ్రీనివాసరెడ్డికి తన పుస్తకాలను అంకితం చేస్తూ, తాను పుట్టి పెరిగిన రాయలసీమ రుణం తీర్చుకోవడానికి ఈ పుస్తకాలను రాసానని రచయిత అంకె శ్రీనివాస్ తన స్పందనను తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షమీవుల్లా, డాక్టర్ జూటూరు షరీఫ్, గంగరాజు, శివయ్య, పేరిందేవి, రాఘవేంద్ర, హరినాథరెడ్డి, యోగేశ్వ రనాయుడు, ఎస్ఎం.బాషా తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి, షేక్ నబి రసూల్ తదితర సాహితీవేత్తలు డా.అంకె శ్రీనివాస్‌కు అభినందనలు తెలియజేశారు.

## "తాడిపత్రి కథలు" పుస్తకావిష్కరణ

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణానికి చెందిన కాశీబట్ల శ్రీనివాసశాస్త్రి కుమార్తె ఆర్. ఉమాశర్మ రచించిన "తాడిపత్రి కథలు" అనే పుస్తకాన్ని ఆదివారం సాయంత్రం పట్టణంలోని జైని పెద్దరం గయ్య, అచ్చమ్మ గార్ల కళ్యాణమండపంలో విశిష్ట అతిథులచే ఆవిష్కరించారు. ఇందులో భాగంగా రాచకొండ జానకి రామయ్యశర్మ, నందవరం కేశవరెడ్డి, జూటూరు షరీఫ్, విశ్వభారతిలు పుస్తకము యొక్క విశిష్టతను, ప్రత్యేకతను తెలియచేశారు. సభకు హాజరైన ముఖ్యఅతిథులు రచయిత్రి ఉమాశర్మను అభినందిస్తూ శాలువాలతో సత్కరించి సన్మానం చేశారు.


తాడిపత్రి కథలు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

## పలు వివాహాలకు హాజరైన రమేష్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని పద్మావతి ఫంక్షన్‌హాల్, జెడ్ఎన్ ఫంక్షన్‌హాల్, బాలాజీ ఫంక్షన్‌హాల్, రూరల్ పరిధిలోని ఆంధ్రనాంచారమ్మ ఫంక్షన్‌హాల్, ఎఎన్ఆర్ ఫంక్షన్‌హాల్, కొలిమిగుండ్ల మండలం నేలబెలుంలో ఆదివారం జరిగిన పలు వివాహవేడుకలకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేష్‌రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియచేశారు. అదేవిధంగా తాడిపత్రి పట్టణంలోని ఓంశాంతినగర్‌లో నూతన గృహప్రవేశానికి, ఎస్‌వి ఫంక్షన్‌లో జరిగిన కేశఖండన కార్య క్రమంలో రమేష్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.


వరునికి శుభాకాంక్షలు తెలుపుతున్న రమేష్‌రెడ్డి

## శ్రీచౌడమ్మతల్లి నూతన ఆలయం నిర్మాణం పనులను పరిశీలించిన మాజీ సర్పంచు

యల్లనూరు, డిసెంబర్ 17 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పాతపేటలో శ్రీచౌడమ్మతల్లి ఆలయాన్ని నూతనంగా నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణం పనులను ఆదివారం మాజీ సర్పంచు కొత్తమిద్దె ఓబులేసు పరిశీలించారు. అక్కడ వున్న పెద్దలతో మాట్లాడుతూ ఆలయం నిర్మాణం పనులు ఎంత వరకు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. ఆలయం పెద్దలతో మాజీ సర్పంచు మాట్లాడుతూ ఆలయానికి సంబం ధించిన ప్రకారం, పైన గోపురం, ప్రహరీని తానే కట్టిస్తానని తెలియచేశారు. ఆలయం పనులు నెరవేరుస్తామని చెప్పినందుకు ఆలయం పెద్దలు మాజీ సర్పంచుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆయన వెంట సుబ్బయ్య, రామచంద్రారెడ్డి, తదితరులు వున్నారు.


ఆలయం నిర్మాణం పనులను పరిశీలిస్తున్న మాజీ సర్పంచు

## ఆలూరుకోనలో ధనుర్మాసం పూజలు

తాడిపత్రిరూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరుకోనలో ఆదివారం ధనుర్మాసం పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. భక్తులతో కోన పరిసర ప్రాంతా లు సందడిగా మారాయి. ఉదయం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడి సాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు తరలివచ్చి జలపాతాల్లో స్నానాలు చేసి స్వామి వారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం హాజరైన భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్ యక్రమంలో ఆలయ చైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డి, ఆలయ సిబ్బంది ఆదినారాయణరెడ్డి, కాశీం పాల్గొన్నారు.


శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

## అమడగూరులో అంగన్‌వాడీల నిరసన

అమడగూరు, డిసెంబర్ 17 ప్రభాతవార్త

అంగన్‌వాడికార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా అంగన్‌వాడికార్యకర్తలు ఆదివారం 6వ రోజు మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద మానహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. వేతనాలు పెంపు, గ్రాటివిటీ అమలు, కనీస వేతనం 26 వేల రూపాయలు, అంగన్‌వాడికార్యకర్త మృతి చెందితే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఉద్యోగ విరమణ పొందిన వెంటనే ప్రభుత్వం 5 లక్షలు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటూ 50 శాతం ఫించన్ ఇవ్వాలన్నారు. అంగన్‌వాడి కార్యకర్తలను పర్మినెంట్ చేయాలని కోరుతూ ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణమ్మ, తులసమ్మ, పద్మావతి, కవిత, జమరుద్దు, రమాదేవి, సరస్వతి, భారతి, కల్పన, మంజుల, రమణమ్మ, మమత, సునీత, ల క్ష్మీదేవి, రాధ, శోభ, అరుణ, సుశీల, ఆకులమ్మ, ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

## సంక్రాంతి రాతిధూళం లాగుడు పోటీల పోస్టర్‌ను విడుదల చేసిన ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, డిసెంబర్ 17 ప్రభాతవార్త

సంక్రాంతి సంబరాల్లో భాగంగా రాతిదూళం లాగుడు పోటీలను ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి ప్రతియేటా నిర్వహించడం అభినందనీయమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న మన ఊరు మన సంక్రాంతి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆదివారం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేతులు మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతియేటా రాతిదూళం లాగుడు పోటీలను లాగడం వల్ల కనుమరుగవుతున్న సంస్కృతి సాంప్రదాయాలు పరిరక్షించే ందుకు దోహదపడుతుందన్నారు. సంక్రాంతి సంబరాలను నిర్వహించడమే కాకుండా పెద్ద ఎత్తున బహుమతులు అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి మధన్‌మోహన్ మాట్లాడుతూ.. మన ఊరు మన సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం పంచాయితీలో జనవరి 15, 16, 17 తేదీల్లో ఎడ్ల బండ లాగుడు పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. విజేతలకు బహుమతులను అందిస్తామని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, సర్పంచు ఆశాబి, జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షులు రిజ్వాన్, రూరల్ కన్వీనర్ హుస్సే న్, బిసిసెల్ జిల్లా ఉపా ధ్యక్షులు మల్లెల వేణుగోపాల్, నగరాధ్య క్షురాలు కృష్ణవేణి, మహిళా నే తలు పార్వతి, సుజాత, శోభ, కార్పొరేటర్ మల్లికార్జున, పలు వురు నాయకులు, మహిళా విభాగం నేతలు పాల్గొన్నారు.


పోస్టర్లు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే అనంత

## భూ కబ్జాదారుల నుంచి తమకు ప్రాణహాని ఉంది - తమకు రక్షణ కల్పించాలి

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త

భూ కబ్జా దారుల నుంచి తమకు ప్రాణహాని ఉందని, తమకు రక్షణ కల్పించి తమ భూమి తమకు దక్కే విధంగా ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని భూ యాజమానులు వెంకటనారాయణ, సురేష్, సుధాకర్‌లు కోరారు. ఆదివారం నగరంలోని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేవం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనంతపురం రూరల్ మండల పరిధిలోని కురుగుంట రగామ పొలం సర్వే నెంబర్ 41లో దాదాపు 8.83 ఎకరాల భూమి ఉందని, అయితే సర్వే నెంబర్ 41-1లో 3.05 ఎకరాల భూమిని ప్రభుత్వాన్ని గతంలో అప్పజెప్పామని, సర్వే నెంబర్ 41-2, 41-3 లోని భూమి గత 90 ఏళ్లుగా తమ పేరుపైనే ఉందన్నారు. మా పెద్దలు ప్రభుత్వానికి అప్పజెప్పిన భూమిలో ఎమ్మార్పిఎస్ నాయకులు బిసిఆర్‌దాసు అక్కడ ఇంటి పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించిందని, ఆ నేపంతోనే తమ భూమిని కూడా ఇ ంటి పట్టాల పేరుతో కాజేసేందుకు కుట్ర పడ్డాడన్నారు. 41-1లో నిరుపేదలకు మంజూరు చేసిన ఇంటి పట్టాలను కూడా 2010 సంవత్సరంలో అనంతపురం తహశీల్దార్ కార్యాలయ అధికారులు సైతం వాటిని రద్దు చేసి, ఆ భూమిని ప్రభుత్వ మిగులు భూమిగా చూపించారన్నారు. తమకు చెందిన భూమి చుట్టూ కంచె చేస్తున్నప్పుడు ఎమ్మార్పిఎస్ దాసు, అతని అనుచరులు తమను భయభ్రాంతులకు గురి చేసి, ఈ భూమిని వదలకుంటే చంపుతామని బెదిరిస్తున్నారన్నారు. వారి నుంచి తమకు ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని కోరారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఆర్డిఓ, తహశీల్దార్ వారిపై విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.



మాట్లాడుతున్న బాధితులు

## ప్రజల బ్యాంకా.. లేక టిడిపి బ్యాంకా..? - టౌన్‌బ్యాంకు ప్రారంభోత్సవానికి ఆహ్వాన ఫ్లెక్సీలన్నీ టిడిపివే

పామిడి, డిసెంబర్ 17 ప్రభాతవార్త

పట్టణంలో ప్రారంభం కానున్న ది గుత్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన సేవలను అందించటానికా.. లేక తెలుగుదేశంపార్టీ వారికేనా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏపి సిపిడిసిఎల్ కార్యాలయం స మీపంలో ఓ అద్దె భవనం నందు సోమవారం ప్రారంభమయ్యే ది గుత్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకుకు సంబంధించి ఎక్కడచూసినా ఆహ్వాన ఫ్లెక్సీలన్నీ టిడిపి వారితో నిండిపోవటం అందుకు నిదర్శనం. ఆహ్వాన పెక్సీలన్నీ టిడిపి మయం కావటంతో ఈ బ్యాంకులో ఖాతాదారులు డిపా జిటర్లు అందరూ టిడిపి వారేనా.. ఇతర పార్టీలు వర్గాల వారు లేరా.. అంటూ పలువురు వాఖ్యానిస్తుండటం గమనార్హం. ఎక్కడైనా బ్యాంకులకు అన్ని పార్టీలు, వర్గాల ప్రజలు సహకారం అందిస్తేనే మనుగడను సాధిస్తా యన్నది జగమెరిగిన సత్యం. మరి పామిడి శాఖ ది గుత్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు ప్రారంభోత్సవానికి పట్టణంలోని పలుచోట్ల టిడిపికి చెందిన నాయ కులకు ఆహ్వానం పలుకుతూ ఫ్లెక్సీలు వెలువడటం ఎమిటన్నది అంతుపట్టని విధం గా తయారైంది. అయితే గత కొన్నేళ్ళుగా ది గుత్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు అధ్యక్షులుగా టిడిపికి చెందిన జిలాన్ వరుసగా ఎన్నికవుతుండటం ద్వార అది కేవలం టిడిపి బ్యా ంకుగా మారిపోయిందా.. పామిడిలో మొత్తం బ్యాంకు ఖాతాదారులు డిపాజిటర్లు ఎంతమంది ఉన్నారు.. వారికి బ్యాంకు ఎంతమేర రుణాలను మంజూరు చేసింది.. వారందరీ మెరుగైన సేవలందించటంలో యాజమాన్యం సఫలీకృతమై మనుగడను సాధిస్తుందా.. అన్నది ప్రశ్నార్ధకంగా మారిందన్నది పలువురి వాదన.


ప్రారంభానికి సిద్ధమైన పామిడి శాఖ ది గుత్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు ఇదే.

## ఎంఈఓ-సంఘం ఏర్పాటు


భూక్య రవినాయక్


సామల సింహాచలం


ఓబులేసు


రవీంద్రబాబు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త

మండల విద్యాశాఖ అధికారులు సంఘాన్ని శనివారం స్థాపించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంఈఓ-1, ఎంఈఓ -1లుగా మండలానికి ఇద్దరు ఎంఈఓలను నియమించడం జరిగింది. ఇప్పుడు ఎంఈఓ-1, ఎంఈఓ -1లకు వేరువేరుగా బాధ్యతలు కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ -1లు అందరూ కలిసి నూతన ఎంఈ ఓ-1ల సంఘాలన్ని మండల విద్యాశాఖ అధికారులు-1 ఆంధ్రప్రదేశ్ పేరుతో రిజిస్టర్ నెంబర్ 112/2023 ప్రకారంగా ఏర్పాటు చేసుకున్నారు. అందులో భాగంగా సంఘం రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.

**నూతన రాష్ట్ర కార్యవర్గం :**

రాష్ట్ర అధ్యక్షులుగా మాన్యం జిల్లా ఎంఈఓ-1 స్వాముల సిహాచలం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి ఎంఈఓ-1 భూక్య రవినాయక్, రాష్ట్ర కోశాధికారిగా కడప జిల్లా ఎంఈఓ-1 ఓబులేషు, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా విశాఖ జిల్లా ఎంఈఓ-1 రవీంద్రబాబు, స్టేట్‌ప్రెసిడెంట్‌గా కడప జిల్లా ఎంఈఓ-1 రవిశంకర్, విజయనగరం జిల్లా ఎంఈఓ-1 నరసింహారావు, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎంఈఓ-1 రామచంద్రారావు, మాన్యంజిల్లా ఎంఈఓ -1 జె.ఎన్.స్వామి, అన్నమయ్య జిల్లా ఎంఈఓ-1 రామకృష్ణ, విజయనగరంజిల్లా ఎంఈఓ-1 తిరుమల ప్రసాద్, స్టేట్ సెక్రెటరీలుగా వెస్ట్ గోదావరి జిల్లా ఎంఈఓ-1 రమేష్, అనకాపల్లి జిల్లా ఎంఈఓ-1 నరేష్, ఈస్ట్ గోదావరి జిల్లా ఎంఈఓ-1 ఎస్.వి.రమణ, మీనాక్షి మరో ఇద్దరిని ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు సామల సింహాచలం తెలిపారు.

## సంక్షేమ కార్యక్రమాల పై అవగాహన కల్పించడమే వికసిత భారత్


కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ అధికారులు

బుక్కరాయసముద్రం డిశంబర్ 17 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతల్లో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల పై అవగాహన కల్పి ంచడమే ప్రధాన లక్ష్యంగా వికసి త భారత్ సంకల్పయాత్రని మం డల ప్రత్యేకఅధికారి శ్రీదేవి, ఎం పిడిఓ తేజోత్స్న అన్నారు .వారి ఆధ్వర్యంలో ఆదివారం బుక్కరా యసముద్రం మండల పరిదిలోని గోవిందం పల్లి,ఆర్ కొత్తూరు గ్రామ పం చాయితీ పరిదిలో వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వ హిం చారు.ఈ సందర్బంగ వారు మాట్లడుతూ ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించేందుకు అన్ని పంచాయితీల్లో ఈ వికసిత భారత్ సంక ల్పయాత్ర నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం కార్యక్రమాన్ని రూపొం దిం చారు.కేంద్ర,రాష్ట్ర సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యం మన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రది: నిదులు,పోగ్రామ్ కోఆర్డినేటర్ సాయినాథ్‌రెడ్డి,డ్రోన్ సైలెట్ నాగేశ్వరరెడ్డి,సచివాలయం సిబ్బంది వాలంటీర్లు తదితిరులు పాల్గొన్నారు.

## నూతన వధువరులు నిండు నూరేళ్లు సుఖ సంతోషంగా జీవించాలి

అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి.

అనంతపురం రూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మండలం రుద్రంపేట పంచాయితీ సర్పంచ్ సుగాలి పద్మావతి బావ, వైకాపా నాయకుడు కె.ఆదినా రాయణ నాయక్ అన్న వెంకట రామ్‌నాయక్ కె.పార్వతి గార్ల కుమార్తె కె.నాగమణీమాల దశరత్ నాయక్‌ల వివాహం ఆదివారం ఏఎండి ఫంక్షన్ హాల్ నిర్వహించంగా ఈ వివాహ కార్యక్రమానికి అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామి రెడ్డి ,వైకాపా నాయకులు హజరై నూతన వదువరులు నిండు నూరేళ్ల సుఖ సంతోషాతో జీవించాలని ఆశీర్వదించారు.


నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే అనంత.

## విశ్రాంత ఉద్యోగుల బకాయిలు ప్రభుత్వం తక్షణమే చెల్లించాలి - విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దన్నగౌడ్

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 17 ప్రభాతవార్త

పెన్షనర్లకు ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పెద్దన్నగౌడ్ ప్రభుతా ్వన్ని డిమాండ్ చేశారు. వృద్ధాప్య సమయంలో ఏ ఆధారం లేకుండా కేవలం ప్రభుత్వం ఇచ్చే పెన్షన్‌తో జీవనం గడుపుతున్న ప్రభు త్వ పదవీవిరమణ ఉద్యోగులకు ప్రభుత్వాలు అండగా నిలవాలని కోరారు. అనంతపురం జిల్లా పెన్షనర్స్ అసోసి యే షన్ ఆధ్వర్యంలో ఆదివారం 75 ఏళ్లు పూర్తి చేసుకున్న పదవీవి రమణ ఉద్యోగులను నగరం లోని లలితకళాపరిషత్ హాల్‌లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షుల పెద్దన్న గౌడ్ హాజరై వారిని సన్మానిం చా రు. ఈ సందర్భంగా 75 ఏళ్లు పూ ర్తి చేసుకున్న పదవీవిరమణ ఉద్యోగులకు మెమొంటో ఇచ్చి శాలు వాతో సన్మానించారు. సమాచార శాఖలో పనిచేసి పదవీవిరమణ పొందిన మేకల నాగపృతో పాటు పలువురు విశ్రాంత ఉద్యోగులను ఘనంగా సన్మానించారు.


సన్మాన గ్రహీత


**CHANGE OF NAME**

I,MIRAPAKAYALA REEZWANA (OLD NAME) W/O MIRAPAKAYALA SHABBIR ,H.NO-2-406-2, B T R COLONY,PENUKONDA,S.S DT CHANGING MY NAME FROM MIRAPAKAYALA REEZWANA TO **MIRAPAKAYALA RIZWANA** (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED AS **MIRAPAKAYALA RIZWANA** (NEW NAME) FOR ALL PURPOSES.

FORM No. 14
(See Regulation 33 (2))
OFFICE OF THE RECOVERY OFFICER-2 (DRT-2)
I FLOOR, TRIVENI COMPLEX (PALACE HEIGHTS)
ABIDS, HYDERABAD - 500 001.
**DEMAND NOTICE**
NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1991
AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.
R.C.No.556 OF 2019
CANARA BANK
Verus
V.GOPAL NAIK

To
**V. GOPAL NAIK,** S/o. Teke Naik, Nadimigaddapalli Village, Dharmavaram Mandal, Ananthapur District-515 671.
This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL, HYDERABAD (DRT-2) in OA/420/2019 an amount of Rs.11,88,337.74 (Rupees Eleven Lakhs Eighty Eight Thousand Three Hundred Thrity Seven and Paise Seventy Four only) along with pendentellite and future interest @ 12.25% w.e.f. 20.08.2019 till realization and costs of Rs.0 (Rupees Only) has become due against you (jointly and severally/Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 02.01.2024 at 10.30 AM for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also beliable to pay :
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the certificate/execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrant and other processes and all other proceedings taken for recovering the amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date : 16.12.2023.
Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL, HYDERABAD (DRT-2)


## వైఎస్ఆర్‌సిపి బిసి సెల్ జిల్లా సహాయ కార్యదర్శిగా కొర్రకోడు వడ్డే గంగాధర్

కూడేరు, డిసెంబర్ 17 ప్రభాతవార్త

కూడేరు మండల కొర్రకోడు గ్రామా నికి చెందిన వడ్డే గంగాధర్‌కు జిల్లా వైఎస్ఆర్‌సిపి సహాయ కార్యదర్శిగా నియమించినట్లు ఆయన విలేకరుల కు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. జిల్లా పార్టీ నా మీద నమ్మకంతో ఈ పదవిని నాకు బాధ్యతలు అప్పగించడం సం తోషకరమైన విషయమని, ఇందుకు సంబంధించి ఉరవకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వర్‌రెడ్డికి, జోనల్ ఇన్‌చార్జ్ యువనేత ప్రణయ్‌రెడ్డికి కూడేరు మండల వైఎస్ఆర్‌సిపి నాయకులకు ప్రజా ప్రతినిధులకు ధన్యవాదములు తెలియజేశారు. గత తేదేపా హయాంలో బిసిలను ఓటు బ్యాంకుగా వాడు కుందని, బిసిలను ముఖ్యముంగా వడ్డేరులను గుర్తించిన ఏకైక పార్టీ వైఎస్ ఆర్‌సిపి పార్టీనేని మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఇది దక్కుతుందని ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. రాబో 2024 సంవత్సరం ఎన్నికలలో వైఎస్ఆర్ సిపి ఎమ్మెల్యేగా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలుపు కోసం నిరం తరం పనిచేస్తానని అన్నారు.


మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, వడ్డే గంగాధర్ ఫైల్ ఫోటో

